# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 18.2.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 234 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




**కొత్త సీఈసీ జ్ఞానేశ్‌కుమార్**

మరో ఎన్నికల కమిషనర్‌గా వివేక్ జోషి › 7

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

షష్ఠి

మంగళవారం, సూర్యోదయం: 6-41, సూర్యాస్తమయం: 6-19. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి పూర్తి. నక్షత్రం: చిత్త ఉదయం 7-35 వరకు, తదుపరి స్వాతి. వర్జ్యం: పగలు 1-54 నుంచి పగలు 3-42 వరకు. రాహుకాలం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-51 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-01 నుంచి ఉదయం 9-47 వరకు, పునర్ దుర్ముహూర్తం: ఉదయం 11-15 నుంచి పగలు 12-04 వరకు. అమృతకాలం: రాత్రి 12-43 నుంచి రాత్రి 2-32 వరకు.

## • వెల్లువెత్తిన అభిమానం



కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు ఎంతలా గుండెల్లో పెట్టుకున్నారనడానికి ఆయన కోసం తరలివచ్చిన అభిమానులే నిదర్శనం. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి సోమవారం ఉదయం నుంచే సందర్శకులు పోటెత్తారు. తమ అభిమాన నేతను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వెల్లువెత్తిన అభిమానంలో తడిసి ముద్దయిన కేసీఆర్ ఓపికగా ఒక్కొక్కరినీ పలకరించారు.

## • జననేత జన్మదిన సంబురం



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. కేసీఆర్ 71వ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ తెలంగాణభవన్‌లో 71 కిలోల భారీ కేక్‌ను కట్ చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీమంత్రులు హరీశ్, తలసాని, సత్యవతిరాథోడ్, శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీ కవిత, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, నేతలు ఆర్ఎస్ ప్రవీణ్, ఎర్రోళ్ల తదితరులు



# పదేండ్ల కేసీఆర్ పాలన

రాష్ట్రావిర్భావం నుంచి పరుగులు తీసిన ఆర్థిక ప్రగతి

వాస్తవాలు వెల్లడించిన కాంగ్రెస్ సర్కారు గణాంకాలు

దశాబ్ది ప్రగతికి అద్దంపట్టిన రాష్ట్ర గణాంక నివేదిక-2024

# తెలంగాణ అగ్రపథాన



జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రం శివారులోని మిర్చి తోటలో మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటంతో మహిళా రైతులు, వ్యవసాయ కూలీల సంబురాలు

2014-15లో రూ.5,05,849 కోట్లుగా ఉన్న తెలంగాణ జీఎస్‌డీపీ 2023-24లో 196.9 శాతం వృద్ధితో రూ. 15,01,981 కోట్లుగా నమోదైంది. అదే సమయంలో దేశ జీడీపీ వృద్ధి మాత్రం 136.89 శాతంగానే ఉన్నది.

2023-24లో దేశ తలసరి ఆదాయం రూ.1,84,205 ఉండగా, తెలంగాణలో రూ. 3,56,564తో నాన్ స్పెషల్ క్యాటగిరీ(ఎన్ఎస్‌సీ) రాష్ట్రాల్లో అగ్రభాగాన నిలిచింది.

2014-15లో రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 68.17 లక్షల టన్నులు ఉండగా, 2023-24లో 260.88 లక్షల టన్నులకు పెరిగింది.

2014-15లో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం 1.31 కోట్ల ఎకరాలు ఉండగా 2023-24లో ఏకంగా 2.09 కోట్ల ఎకరాలకు పెరిగింది.

**జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలో నంబర్‌వన్**

**పదేండ్లలో కొత్తగా 78 లక్షల ఎకరాలు సాగులోకి**

**బీఆర్ఎస్ హయాంలో కొత్త శిఖరాలకు తెలంగాణ**

**కాంగ్రెస్ పాలనలో పెరిగిన విద్యార్థుల డ్రాపౌట్లు**

**తెర్లమర్లయిన తీరును వెల్లడించిన గణాంక నివేదిక**

హైదరాబాద్, ఫిబ్రవరి 17(నమస్తే తెలంగాణ): పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ సుభిక్షంగా మారింది. దశాబ్దాల వివక్షను, నిర్లక్ష్యాన్ని చెరిపేస్తూ అభివృద్ధి బాట పట్టింది. అన్ని రంగాల్లో అనితర సాధ్యమైన వృద్ధి సాధించింది. వ్యవసాయం పండుగలా మారింది. పొద్దున లేస్తే బీఆర్ఎస్ పాలనను రాజకీయంగా విమర్శించే కాంగ్రెస్ సర్కారే ఈ విషయాలను వెల్లడించింది. ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన రాష్ట్ర గణాంక నివేదిక-2024(అట్లాస్) పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధికి అక్షర సాక్ష్యంగా నిలిచింది. వివిధ రంగాల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పొందుపరుస్తూ రూపొందించిన ఈ నివేదిక బీఆర్ఎస్ హయాంలో సాధించిన రాష్ట్ర పురోగతికి అద్దం పట్టింది. కాంగ్రెస్ నేతల నోళ్లకు తాళం వేసింది. వారి విమర్శలు ఉత్తవేనని ఈ లెక్కలు తేల్చిచెప్పాయి. తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో › 2వ పేజీలో

# కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేద్దాం

యావత్తు తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఇదే

లక్ష్యం కోసం గులాబీ దండు కలిసికట్టుగా కదలాలి

నాకేకాదు.. 4 కోట్ల తెలంగాణ ప్రజలకు కేసీఆర్ హీరో

ఇప్పుడు ఎక్కడికెళ్లినా కేసీఆరే మళ్లీ రావాలంటున్నరు

కేసీఆర్ జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ నేత కేటీఆర్

నాలుగు కోట్ల ప్రజల భావోద్వేగం కేసీఆర్: హరీశ్‌రావు

ఊరూవాడా సంబురాలు.. ఘనంగా వృక్షార్చన


> 'తెలంగాణలోని ఏ మారుమూల పల్లెకు పోయినా, పట్టణానికి వెళ్లినా, ఆటో డ్రైవర్‌ను, ఆడబిడ్డలను, రైతన్నలను, ఓ చెల్లెను, తమ్ముడిని ఇలా ఎవరిని కదిపినా కేసీఆరే రావాలంటున్నరు.. ఆయనే తిరిగి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నరు' - కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తేతెలంగాణ): సమైక్య పాలకుల కంబంధ హస్తాల నుంచి తెలంగాణకు విముక్తి కల్పించిన కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేద్దామని, ఇందుకోసం 60 లక్షల మంది గులాబీ దండు కలిసికట్టుగా కదులుదామని, తెలంగాణ పసిగుడ్డును ఆయన చేతిలో పెడదామని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. 'తెలంగాణలోని ఏ మారుమూల పల్లెకు పోయినా, పట్టణానికి వెళ్లినా, ఆటో డ్రైవర్‌ను, ఆడబిడ్డలను, రైతన్నలను, ఓ చెల్లెను, తమ్ముడిని ఇలా ఎవరిని కదిపినా కేసీఆరే రావాలంటున్నరు.. ఆయనే తిరిగి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నరు' అని చెప్పారు. 'నాకే కాదు.. కేసీఆర్ నాలుగుకోట్ల తెలంగాణ ప్రజలందరికీ హీరో' అని అభివర్ణించారు. ఆ మహానుభావుడి కడుపున పుట్టడం › 5వ పేజీలో

## ఢిల్లీలో భూకంపం

రిక్టర్ స్కేలుపై 4.0 తీవ్రత


బీహార్‌లోనూ ప్రకంపనలు › 7






# మీ వైఫల్యానికి మాదా బాధ్యత?



## సీఎం వ్యాఖ్యలపై ఐఏఎస్, ఐపీఎస్‌ల గుస్సా!

ఏం తప్పులు చేస్తున్నామో చెప్పాలంటూ ప్రశ్నలు

అంతర్గతంగా ఏఐఎస్ అధికారుల మంతనాలు

ఐఏఎస్‌లపై రేవంత్ వ్యాఖ్యలు దేనికి నిదర్శనం?

ఆయన మాటలను ఖాతరు చేయడం లేదా?

అందుకే ఐఏఎస్‌లపై అసంతృప్తిగా ఉన్నారా?

రాజకీయ, అధికార వర్గాల్లో జోరుగా చర్చ

> ఐఏఎస్‌లకు ఏసీ జబ్బు పట్టిందని.. ఒక్క తప్పు చేయమంటే, మూడు తప్పులు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. సీఎం వ్యాఖ్యలపై ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు లోలోపల రగులుతున్నట్టు సమాచారం. అందరూ అవినీతిపరులే అన్నట్టుగా ముద్రవేయడంపై వారు మండిపడుతున్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 17(నమస్తే తెలంగాణ) : 'ఇప్పటి సివిల్ సర్వెంట్స్ ఏసీ రూముల్లోంచి బయటకు వచ్చేందుకే నిరాకరిస్తున్నరు. కొత్త ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు సమాజంలో మంచిని కాకుండా చెడునే రోల్‌మాడల్‌గా తీసుకుంటున్నరు. మేము ఒక్క తప్పు చేయాలని చెప్తే.. మూడు చేద్దాం అంటున్నరు. ట్రైనింగ్‌లోనే పోలీస్ స్టేషన్లకు వెళ్లి సివిల్ పంచాయితీలు తెంచుతున్నరు' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. సీఎం స్థాయిలో ఉండి తమపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఏమిటని మండిపడుతున్నట్టు సమాచారం. ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై వారి వారి అసోసియేషన్లలో అంతర్గతంగా చర్చించుకుంటూ 'మేమంతా అవినీతి పరులమనే విధంగా ముద్ర వేయడం ఏమిటి.. ఒక తప్పు › 12వ పేజీలో

## చైనాను శత్రువుగా చూడొద్దు!

ఆ దేశాన్ని గౌరవించాల్సిన సమయమిది

కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా వ్యాఖ్యలు › 7

సైనికుల త్యాగాలకు అవమానం: బీజేపీ

తమ పార్టీకి సంబంధం లేదన్న కాంగ్రెస్

## హైడ్రా చర్యలు చట్టవ్యతిరేకం

నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే కూల్చివేతలా?

ఈ వైఖరి సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం › 12

హైడ్రా తీరును తీవ్రంగా తప్పుపట్టిన హైకోర్టు

కోర్టుకు హాజరుకావాలని ఇన్‌స్పెక్టర్‌కు ఆదేశం

# వాయిదాల భరోసా

## వారానికి ఒక ఎకరమే!



### కడుపు మండిన రైతు బైక్‌కు నిప్పు

భరోసా రాలేదు.. రుణమాఫీ కాలేదు

నిరసనగా బ్యాంకు ముందే తన బైక్‌ను తగలబెట్టిన రైతు

రేవంత్ సర్కార్ తీరుపై ఆగ్రహం

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘటన › 2

ప్రారంభించి 22 రోజులైనా 3 ఎకరాల వరకే అందిన సాయం

ఈ నెల 12 తర్వాత మళ్లీ నిలిచిన పెట్టుబడి సాయం పంపిణీ

నాలుగెకరాల ఊసెత్తని ప్రభుత్వం

30 లక్షల మంది ఎదురుచూపులు

పూర్తయ్యేదెప్పుడని రైతుల ఆవేదన


హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): రైతుభరోసా పంపిణీలో వాయిదాల పర్వం కొనసాగుతున్నది. భరోసా పరిస్థితి ఒక అడుగు ముందుకు.. నాలుగు అడుగులు వెనక్కి అన్నట్టు తయారైంది. ఒక ఎకరానికి జమ చేసిన తర్వాత మళ్లీ వారం గడిస్తే గానీ మరో ఎకరానికి జమకాని పరిస్థితి నెలకొన్నది. ఈ నెల 12వ తేదీన మూడెకరాలకు రైతుభరోసా జమ చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ లెక్కన 13న నాలుగెకరాల రైతుల ఖాతాల్లో సాయం జమ కావాలి. కానీ, ఆరు రోజులు గడుస్తున్నప్పటికీ నాలుగు ఎకరాల రైతులకు భరోసా అందించే విషయమై సర్కారు ఊసెత్తడం లేదు. యాసంగి రైతుభరోసా › 2వ పేజీలో

## • పోలీస్ పహారాలో భూసేకరణ సర్వే



నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల భూసేకరణకు రైతుల నుంచి తీవ్ర నిరసన సెగ తగులుతున్నది. తమ పంట భూములు ఇవ్వబోమంటూ రైతులు తెగేసి చెప్తున్నారు. సోమవారం పోలీస్ పహారాలో అధికారులు తొలిదశ పంప్‌హౌస్ నిర్మాణానికి సర్వే నిర్వహించారు. అడ్డుపడిన రైతులను నిర్బంధించారు. › 2

## • ఇంటిపన్ను కట్టలేదని.. తలుపులు లాక్కెళ్లారు!



భూపాలపల్లి పట్టణంలోని సెగ్గంపల్లిలో ఇంటిపన్ను కట్టలేదని పలువురి ఇండ్ల తలుపులను మున్సిపల్ అధికారులు లాక్కెళ్లారు. కమిషనర్ బిర్రు శ్రీనివాస్ ఆదేశాల మేరకు గోగు నల్ల సమ్మయ్య, జిమ్మడ వెంకటేశ్, గజ్జె నరేశ్‌కు చెందిన ఇండ్ల తలుపుల్ని తొలగించి తీసుకెళ్లారు. కొద్దిరోజులకిందే పదివేలు కట్టామని, సోమవారం తామంతా పనికి వెళ్లిన తర్వాత ఇండ్లకు వచ్చి తలుపులు తీసుకుపోయారని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు.